# కర్నూలు | నంద్యాల
# వార్త

21 జూలై 2025 | సోమవారం | పేజీలు 4


## సూపర్ సిక్స్ పథకాలు.. ఏమయ్యాయి బాబు..!?

- విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారు
- బాబు మోసపు హామీలను ప్రజల వద్దకు తీసుకెళ్తాం
- బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు



**అవుకు రూరల్, జూలై 20, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం కక్షసాధింపు దోరణిలో వ్యవహరిస్తుందని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం సంజామల మండలం గిద్దలూరు ఫంక్షన్‌హాల్ నందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, చిన్నబాబు, వైఎస్సార్‌సీపీ శేఖర్‌రెడ్డి, చిన్నబాబు తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను అమలుచేయకుండా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా వైఎస్సార్‌సీపీ నాయకుల మీద అక్రమ కేసులు బనాయిస్తు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతన్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2.0 మొదలవుతుందన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో రూ.100 కోట్లతో జలజీవన్ పథకం ద్వారి మంచి నీరు అందించామన్నారు. 17 మెడికల్ కళాశాలలను తెచ్చిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని హామి ఇచ్చారు. అనంతరం రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి సూర్యప్రకాష్‌రెడ్డి పదవి వచ్చిన సందర్భంగా కాటసాని రామిరెడ్డిని, జడ్పీ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు.

## 80 వేల క్యూసెక్కుల కృష్ణాజలాలు తీసుకురావడం వైయస్ఆర్ ఘనతే..!

- జగన్ పాలనలో ఇచ్చిన పథకాలనే కాపీ కొట్టిన టీడీపీ
- ఇచ్చిన హామీలను నేరవేర్చాలి...దారా సుధీర్



**పాములపాడు రూరల్, జూలై 20, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రాయలసీమ జిల్లాలకు పోతిరెడ్డిపాడు నుండి 80 వేల క్యూసెక్కుల కృష్ణా జలాలను తీసుకురావడం నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఘనతే అని నందికోట్కూరు వైసీపీ ఇంచార్జీ దారా సుధీర్ అన్నారు. ఆదివారం పాములపాడు మండల కేంద్రంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటి అనే కార్యక్రమానికి దారా సుధీర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాయలసీమ జిల్లాలకు తెలుగు గంగ 44 వేల క్యూసెక్కుల నుండి 80 వేల క్యూసెక్కుల సామార్థ్యానికి పెంచి తెలుగుగంగను వెడల్పుచేసి పోతిరెడ్డిపాడు వద్ద 12 గేట్ల ద్వారా నీటిని కిందికి పంపేవిధంగా చేసిన ఘనత వైయస్ రాజశేఖర్‌రెడ్డిదే అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకిచ్చిన పథకాలనే టీడీపీ పార్టీ కాపీ కొట్టి ఎన్నికల ముందు ప్రజలకు ఆ పథకాలనే మరింత మొత్తాన్ని పెంచి మ్యానిఫ్యాస్టోలో పెట్టి ప్రజలకు హామి ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక హామీలను అన్నింటిని నేరవేర్చారా లేదా అన్నది ప్రజలు గమనించాలన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు ఓపెన్‌చేసినట్లయితే తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ఓపెన్ అవుతుందని ఇచ్చిన హామీలు అందులో ఉంటాయని వాటిలో ఎన్ని అమలుచేశారో ప్రజలు గమనించాలన్నారు. పార్టీ కోసం ప్రతికార్యకర్త పనిచేయాలని సూచించారు. అనంతరం క్యూఆర్‌కోడ్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ టి నాగరాజు, వైసీపీ నాయకులు టి వెంకటేశ్వర్లు, జబ్బార్, శివలింగం, స్వామిదాసు, ప్రభాకర్, కమలాకర్, పుల్లయ్య, గోపాలు, దరగయ్య, రామకోటి నాయక్, ఇబ్రహిం, బషీర్ అహమ్మద్, మధు, బండి వెంకటేశ్వర్లు, శేష వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఉంటుందా.. ఊడుతుందా..!?

వివరాలు 2లో

- కూటమిలో సర్వే రిపోర్ట్ టెన్షన్..!
- ఎమ్మెల్యేలు, మంత్రుల తీరుపై సీఎంకు నివేదికలు.
- తేడాగా ఉన్న వాళ్ళకు స్ట్రాంగ్ వార్నింగ్స్..?
- వచ్చే ఎన్నికల్లో టిక్కెట్‌కు ప్రస్తుత రిపోర్ట్ కూడా ప్రామాణికమా?
- ఇప్పటికే ఇరకాటంలో కొందరు ఎమ్మెల్యేలు..!
- సర్వే రిపోర్ట్ ప్రస్తావనతో ఎమ్మెల్యేలకు టెన్షన్..
- కొంతమంది ఎమ్మెల్యేలపై సీఎం అసంతృప్తి..?





ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం పవర్లోకి వచ్చి ఏడాది పూర్తయింది. దీంతో... ఈ టైంలో మనోళ్ళు ఏం చేశారు..? నియోజకవర్గాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయి..? జనానికి దగ్గరగా ఉన్న ఎమ్మెల్యేలు ఎవరు..? ఘన కార్యాలు వెలగబెడుతున్నదెవరంటూ.. ప్రత్యేకంగా నివేదికలు తెప్పించుకుంటున్నారట సీఎం చంద్రబాబు. కేవలం రిపోర్టు తీసుకోవడానికే పరిమితం అవకుండా..కాస్త తేడాగా అనిపించిన ఎమ్మెల్యేలకు స్ట్రాంగ్ వార్నింగ్స్ కూడా ఇస్తున్నారట ఆయన. వన్ టైమర్స్ గా మిగిలిపోవద్దని, జనంలో ఉండాలని హెచ్చరిస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా... ప్రస్తుతం ఉన్న ఫీడ్ బ్యాక్ ప్రకారమే తర్వాతి ఎన్నికల్లో టికెట్లు వస్తాయని కూడా చెబుతున్నారట. దీంతో ఎమ్మెల్యేలతో పాటు మంత్రుల్లో కూడా కొత్త చర్చ మొదలైందట. కొంతమంది మంత్రులు ఇప్పటికే పదవులు ఉంటాయో.. పోతాయో అన్న డైలమాలో ఉన్నట్టు సమాచారం. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు వ్యాఖ్యలతో సదరు డౌట్ ఫుల్ ఎమ్మెల్యేల్లో మరింత గుబులు మొదలైనట్టు చెప్పుకుంటున్నారు.

**కర్నూలు జుల్లై 20, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు జిల్లా ఎమ్మెల్యేల్లో కూడా ఇదే రకమైన ఆందోళన ఉన్నట్టు తెలుస్తోంది. కొందరు మంత్రుల మీద ఇప్పటికే సీఎం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. చాలా సందర్భాల్లో ఆ అసహనాన్ని బయటికి ప్రదర్శిస్తున్నారు కూడా. వైసీపీకి కౌంటర్స్ ఇవ్వడంలో గాని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని జనంలోకి తీసుకెళ్లడంలో గాని కొంతమంది మంత్రులు విఫలం అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు చంద్రబాబు. ఇలాంటి వాతావరణంలో పదే పదే సర్వే రిపోర్ట్ల గురించి మాట్లాడుతుండటంతో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల పల్స్ రేట్ పెరిగిపోతున్నట్టు తెలుస్తోంది. అసలు తమ పదవి ఉంటుందా ఊడుతుందా అని కూడా ఒకరిద్దరు మంత్రులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. అలాగే పనితీరు సరిగా లేని కొంతమంది ఎమ్మెల్యేలను మారుస్తారన్న చర్చ సైతం ఉంది. దీంతో మా నియోజక వర్గం మారుతుందా.. అంటూ పదే పదే ప్రశ్నిస్తూ.. సమాధానం కోసం ఎదురు చూస్తున్నారట సదరు టెన్షన్ పార్టీస్. ఇదేం ఆషామాషీగా లేదని, ఈ విషయంలో చంద్రబాబు సీరియస్ గా ఉన్నారన్న చర్చలు సైతం నడుస్తున్నాయట...

## పిచ్చికుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన.. బాలిక..!

- కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు



**పాములపాడు రూరల్, జూలై 20, ప్రభాతవార్త:** పాములపాడు మండలం భానుముక్కల గ్రామంలో ఆదివారం ఉదయం గడ్డం బాలరాజు దేవమ్మల కుమార్తె విజయమ్మ అనే చిన్నారి అడుకుంటున్న సమయంలో పిచ్చికుక్క చిన్నారిపై దాడిచేసి తీవ్రంగా కరవడంతో కంటిపై తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా ప్రథమచికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చిన్నారికి కంటి కండ ఊడిపడడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. సంఘట చూసిన కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. అంతేకాక గ్రామంలో కుక్కలు అధికంగా ఉండడంతో పిల్లలను బయటిపంపాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఉంది. రాత్రి సమయాల్లో బీసీ కాలనీలోని ఓ దుకాణం వద్ద ద్విచక్రవాహనదారులు గ్రామంలో వచ్చే సమయంలో కుక్కలు వెంటపడి దాడిచేస్తున్నాయి. ఈక్రమంలో మోటార్ సైకిళ్లపై నుండి కిందపడి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. అధికారులు స్పందించి గ్రామంలో కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ ఇంటి ఇంటికి వంచన..!

: హామీల అమలులో "కూటమి విఫలం



**కర్నూలు అర్బన్ జులై 20 ప్రభాతవార్త:** 19వ వార్డు 4వ తరగతి ఉద్యోగస్తుల కాలనీ లో చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ ఇంటింటికి వంచన కార్యక్రమంలో భాగంగా! వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అని ప్రజలను మోసం చేశారనీ, ఎలక్షన్ల ముందర ఇచ్చిన ష్యూరిటీ బాండ్లను ప్రజలకు చూపిస్తూ సిఎం చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని అని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయిఅని ప్రజలు తెలిపారని అని అన్నారు. ఎవరిని అడిగిన కూడా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదనీ ప్రతిదాంట్లో కోతలు పెట్టి పథకాలు కొందరికె ఇస్తున్నారు అని వాపోయారు. వార్డులో రోడ్లు అధ్వానంగా ఉన్నాయనీ, అలాగే ఒక్కరికి కూడా కొత్త పింఛన్లు ఇవ్వలేదని తమ గోడువెళ్లబోసుకున్నారనీ, చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ప్రజలు గమనించాలని గుర్తు చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను ప్రజలతో స్కాన్ చేయించి, మోసాలను తెలుసుకోవాలని అన్నారు. కర్నూలు నగర మేయర్ బివై రామయ్య, బెల్లం మహేశ్వర రెడ్డి, నల్లబోలు గోపాల్ రెడ్డి, లక్ష్మీపతి కార్పొరేటర్లు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## మిధున్‌రెడ్డి అరెస్టు రాజకీయ కక్ష్యసాధింపు

- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి, జులై20, ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ ఎంపి మిధున్‌రెడ్డి అరెస్టు రాజకీయ కక్ష్యసాధింపు అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. కర్నూలులోని తన స్వగృహంలో ఆమె ఆదివారం మాట్లాడుతూ పెద్దిరెడ్డి కుటుంబాన్ని, వైఎస్సార్‌సీపీని ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాజకీయ దురుద్దేశంతో తప్పుడు విచారణలు, అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. లేని లిక్కర్‌స్కామ్‌ను సృష్టించి అరెస్టులు చేస్తున్నారన్నారు. ఆ ప్రక్రియలో అంతులేని దారుణ వేధింపులు కొనసాగుతున్నాయన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ఏ మాత్రం సహించబోమన్నారు. ప్రభుత్వ తీరును ఖచ్చితంగా ప్రజల్లో ఎండగడతామన్నారు.



## వైసీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోండి..!

: మీడియా సమావేశంలో మండిపడిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు



**కర్నూల్ హాస్పిటల్ జూలై 20 ప్రభాతవార్త:** కర్నూల్లోని వైఎస్సార్సీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు హెచ్చరించారు. మౌర్య ఇన్‌లోని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కార్యాలయంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు పరమేష్, లతీఫ్, జకియా అక్సారీ, పద్మలతా రెడ్డి, ఫరాజ్ ఖాన్, క్రాంతి కుమార్, రవణమ్మ, నాయకులు మెహబూబ్ ఖాన్, అబ్బాస్, తదితరులు మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం నగరంలోని 10వ వార్డు టిడిపి ఇంచార్జి మెహబూబ్ ఖాన్‌పై.. వైసీపీ కార్పొరేటర్ యూనుస్, జావీద్‌లు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి టి.జి భరత్ రౌడీలను ప్రోత్సహిస్తున్నారని వ్యాఖ్యలు చేయడంపై వీరు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎస్వీ మోహన్ రెడ్డి యే రౌడీలను తయారుచేస్తున్నారన్నారు. రౌడీయిజం చేస్తున్న కార్పొరేటర్ యూనుస్‌ను మందలించాల్సిందిపోయి.. మంత్రి టి.జి భరత్‌పై బురదజల్లడం సరైంది కాదన్నారు. వైసీపీ వార్డు కార్యాలయాన్ని వాళ్లే ధ్వంసం చేసుకొని మాపై నిందలు వేస్తున్నారని అన్నారు. కర్నూలును పద్ధతి ప్రకారం అభివృద్ధి చేసుకుంటూ వెళుతుంటే దాడులతో అడ్డుకొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చెప్పారు. ఏడాదిలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల కోసం సంక్షేమం, అభివృద్ధి ఎంతో చేశారన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడిన వైసీపీ నేతలు తక్షణమే సీఎం చంద్రబాబు నాయుడుకి, మంత్రి టి.జి భరత్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి టి.జి భరత్.. పార్టీలతో సంబంధం లేకుండా కర్నూలును అభివృద్ధి చేస్తున్నారన్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో తమ తెలుగుదేశం పార్టీ సత్తా చాటిందన్న విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుతెచ్చుకోవాలని హితవు పలికారు.

## ప్రమాదవశాత్తు ఎల్ఎల్‌సీ కాలువలో.. పడిపోయిన కారు..!

- ఒకరు మృతి.. మరొకరు గల్లంతు...
- ప్రమాదం నుంచి బయటపడిన నలుగురు భక్తులు
- క్రేన్ సాయంతో సురక్షితంగా బయటకు తీసిన ఫైర్ సిబ్బంది, సీఐ, స్థానికులు





**కౌతాళం, కౌతాళం రూరల్/ జూలై20, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు ఓ కారు ఎల్ఎల్‌సీ కాలువలో పడిపోయిన ఘటనలో ఒకరు మృతిచెందారు. మరొకరు గల్లంతు అయిన ఘటన కర్నూలు జిల్లాలోని కౌతాళం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం హుబ్లీ నుంచి దారువాడ జిల్లా హిడికట్టే గ్రామానికి చెందిన భక్తులు ఎర్టీగా కారు ( కేఏ 63 ఎన్6642)లో హుబ్లీ నుంచి మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శన నిమిత్తం ఆదివారం వచ్చారు. దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఊరికి బయలుదేరగా కర్నూలు జిల్లా కౌతాళం మండలం పెద్ద కాలువ (ఎల్ఎల్‌సీ)వద్ద కుక్క అడ్డు రావడంతో వారి వాహనం తప్పించే ప్రయత్నంలో కారు కాలువలో పడిపోయింది. ఇందులో డ్రైవర్‌తో సహా ఆరు మంది ప్రయాణిస్తున్నారు. నలుగురు క్షేమంగా బయటపడ్డారు. ఒకరు మాత్రం మరణించారు. ఇంకొకరు గల్లంతయ్యారు. సునీల్ అనే ప్రయాణికుడు మరణించాడు. మణికంఠ అనే ప్రయాణికుడు గల్లంతయ్యాడు. ఈ ప్రమాదం నుంచి కారులో ప్రయాణిస్తున్న భక్తులు అభిషేక్, అంపయ్య, హైదర్, మంజునాథ్‌లు క్షేమంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, కౌతాళం సీఐ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సాయంతో కారును, కారులో ప్రయాణిస్తున్న వారిని క్షేమంగా బయటకు తీశరు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరించారు. గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

## ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అక్రమం

- ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు
- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

**మంత్రాలయం, జూలై20, ప్రభాతవార్త;** కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండలంలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. కక్ష సాధింపులో భాగంగా ఎంపీ మిథున్‌రెడ్డిన అక్రమ అరెస్టు చేయడం సిగ్గు చేటని మండిపడ్డారు. ప్రజల్లో వైఎస్సార్సీపీకి జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైఎస్సార్సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా వైఎస్సార్సీపీ నాయకులు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్సీపీ విజయం సాధించడం ఖాయమని, జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి సీఎం కావడం ఖాయమన్నారు.



## టి.డి.పి పార్టితోనే సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే కె.ఇ శ్యాంకుమార్



**క్రిష్ణగిరి, జూలై20, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టితోనే సంక్షేమఫలాలు పేదలకు అందుతాయని పత్తికొండ ఎమ్మెల్యే కె.ఇ శ్యాంకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిదిలోని కోయిలకొండ గ్రామంలో సుపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అ ర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామంలో ప్ర తి ఇంటింటికి వెళ్లి వారికి అందుచున్న పథకాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గడి చిన ఏడాది కాలంలోనే ఎన్టీఆర్ భరోసా క్రింద ఫించన్లు, బడికి పోయే ప్రతి విద్యార్థికి తల్లి కి వందనం క్రింద 13వేలు, దీపం పథకం క్రింద 3ఉచిత సిలండర్లు, అన్న క్యాంటీన్ల పునద్దరణ, పారిశ్రామికంగా రాష్ట్రానికి కంపెనీలు, యువతకు ఉద్యోగాలు, రైతులకు 9గంటలు ఉచిత విద్యుత్, గుంతలు లేని రోడ్లు, బి.సి కార్పోరేషన్, యస్.సి కార్పోరేషన్ లోన్లు అందించా మన్నారు. ఇలా అన్ని రంగాలను అభివృద్ధి దిశలో పరుగుపెట్టుస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యస్.కె నబిసాహెబ్, మండల టి.డి.పి అధ్యక్షులు మర్రిశ్రీరాములు, కార్యదర్శి గురుస్వామి, తెలుగుయువత అద్యక్షులు రఫీసాహెబ్, కోయిల కొండ సర్పంచు లక్ష్మీఈశ్వరయ్య గౌడు , శేఖర్‌గౌడు, టమోట, మండల నాయకులు మండల ఉపాధ్యాక్షులు దామోదర్‌నాయుడు, చిట్యాల సర్పంచు రాజేశ్వరిగౌడు, గుండాలయ్యగౌడు, కోయిల కొండ సొసైటీ ఛైర్మన్ నక్కనాగరాజు, ఆలంకొండ లక్ష్మీనారయణ, కంభాలపాడు సద్ద ల రమేశు, గుడెంపాడు సుల్తాన్, బాపనదొడ్డి సర్వోత్తంరెడ్డి, సోమెంజినాయుడు టి.డి.పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జోహారాపురం నుండి వెంకాయపల్లె రోడ్డును తక్షణమే నిర్మించాలి..!

**: సిపిఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ డిమాండ్**



**కర్నూలు, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి :** సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో జోహారాపురం నుండి వెంకాయ పల్లె వరకు రోడ్డును, ఇరువైపుల కాలువలను నిర్మించాలని కోరుతూ జోహారాపురం సిపిఎం పార్టీ నాయకులు రమణ అధ్యక్షతన సంతకాల సేకరణ జోహారాపురం పాత కంపోస్టుయార్డ్ సర్కిల్లో జరిగింది. ఈకార్యక్రమం లో .సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, నగర కార్యవర్గ సభ్యులు విజయ రామాంజనేయులు, సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు మహమూద్, రంగస్వామి, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ జోహారాపురం నుండి వెంకాయపల్లె వరకు రోడ్డును గత 20 సంవత్సరాల ముందు వేసిన రోడ్డు కాబట్టి రోడ్డు చిరిగిపోయి గుంతలుగా ఏర్పడి వాహనాలు, బాటసారులు నడవలేని పరిస్థితి ఉందన్నారు, ఈ విషయాన్ని గత చాలా సంవత్సరాల నుండి భుత్వాలా దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు, నగర కార్పొరేషన్ లో మొదటి సభ్యుడైన మేయర్ గారి వార్డు కావడం వలన ఆయన దృష్టి కి కూడా అనేకసార్లు తీసుకెళ్లిన పరిష్కారం కాకపోగా పట్టించుకోకపోవడం చాలా దారుణమైన విషయమని అన్నారు, ఈ దారిలో ప్రభుత్వం ఇచ్చిన పేదల ఇండ్లు ఉన్న ఇందిరమ్మ కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, మజుందార్ నగర్, మణికంఠ హోమ్స్, కాలనీలే కాకుండా కర్నూలుమండల గ్రామాలు, నందికొట్కూరు మండల గ్రామాలు, కర్నూలు ఓల్డ్ సిటీకి, హాస్పిటల్స్ కు, కాలేజీలకు స్కూళ్లకు రాకపోకలు జరగాలన్న ఈ రోడ్డు ద్వారానే ప్రయాణం చేయవలసి వస్తుందని గుర్తు చేశారు, అలాగే హిందువుల ఇష్టదైవం ఎల్లమ్మ తల్లి గుడికి వెళ్లవలసిన వారు ఈ రోడ్డు నుండి వెళ్లి సవారమ్మను దర్శించుకుని వెళ్తున్నారని తెలిపారు, ఈ రోడ్డులో ప్రయాణిస్తున్న చాలామంది వాహనదారులు, బాటసారులు ప్రమాదాలు జరిగి కాళ్లు చేతులు విరుగొట్టుకుని హాస్పిటల్ల పాలై ఆర్థికంగా నష్ట పోయారని, వికలాంగులుగా మారారని బాధ వ్యక్తం చేశారు, అలాగే రోడ్డు మార్గంలో కెనాల్ క్రింది భాగంలో పెద్ద స్వరంగ కాలువ రక్షణ గోడ లేక పోవడం వలన చాలా వాహనాలు, ప్రయాణికులు రాత్రి వేళల్లో రోడ్డు సరిగా కనపడనందున వాటిలో పడి గాయాలపాలై వికలాంగులుగా మారారని గుర్తు చేశారు, పూర్వకాలం నుండి ఎక్కువ ప్రాధాన్యత కలిగిన రోడ్డును ఇప్పుడు మున్సిపల్ అధికారులు, శి తీఅధికారులు, పంచాయతీరాజ్ వారు ఒకరిపై ఒకరు నెట్టుకుంటూ కాలం వెళ్ళదియడం చాలా బాధాకర మన్నారు, గత వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరుమీద బటన్ నొక్కుతున్నామని అదే అభివృద్ధి అని ప్రచారం చేసుకుంటూ రోడ్లు నిర్మించ కుండా అభివృద్ధి చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అందుకే వారు ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చిందని విమర్శించారు, అధికారంలోనికి రావడం కోసం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా మా అజెండా అని ప్రచారం చేయడం వల్లనే అధికారంలోకి వచ్చారని గుర్తుచేస్తూ అనేక మందికి అత్యవసరంగా ఉన్న రోడ్డును తక్షణమే నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తి చేయాలని లేదంటే రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నివాస ప్రాంత కాలనీల ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు, సిపిఎం పార్టీ నాయకులు, కరీం, తిప్పన్న, మధు, నూర్ వలి, ఇర్ఫాన్, అయ్యన్న, రామాంజనేయులు, మునిస్వామి మోలాలి, కృష్ణ, ఎర్రమల, ప్రవీణ్, విశ్వనాథం, సుధాకర్, మద్దయ్య, రమేష్, వీరేష్, మద్దిలేటి, మా భాష పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అపుస్మా నూతన కమిటీ ఎన్నిక..

**ఆదోని, జూలై 20, ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆదివారం పట్టణంలోని నేషనల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గోపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి అపుస్మా వ్యవస్థాపకుడు కట్టమంచి జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వాసుదేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ హాజరైనారు. సభ నుద్దేశించి వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వం గల ఏకైక యూనియన్ అని కొనియాడారు. విద్యాశాఖలో పలు సంస్కరణలు మార్పుకై పోరాటాలు చేసి సత్ఫలితాలు సాదించిన సంస్థ అని కొనియాడారు. వ్యక్తి కంటే యూనియన్ గొప్పదని, అందరూ కలసికట్టుగా ఉంటూ హక్కులను సాధించుకోవాలన్నారు. భేదాభిప్రాయాలు మనిషిలో రావడం సర్వసాధారణం ,వాటిని పరిస్కరించుకొని ముందుకుపోవాలన్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా మెంబర్ మహానందయ్య వ్యవహరించి ఆదోని నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు గా గోపాల్ రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులుగా నాగేంద్ర, కృష్ణమూర్తి, ఆర్థిక కార్యదర్శిగా దశరథ రాముడు పేర్లను ప్రకటించారు. ఎన్నికైన సభ్యులను సన్మానించారు. ప్రైవేట్ పాఠశాలల అపస్మా ఆదోని డివిజన్ అధ్యక్షుడు ఖాసిం, కౌతాళం అధ్యక్షుడు దూద్ భాష, ఇంతియాజ్, కరస్పాండెంట్లు సుధాకర్ రెడ్డి, కేశవ నారాయణ రెడ్డి, చిన్నప రెడ్డి, రమేష్ బాబు, వరప్రసాద్, ఉసేనప్ప, అఫ్జల్ రెహమాన్, పాండు, తిప్పయ్య, నాగరాజ్, వెంకటేష్, వీరేష్, జనార్ధన్, రాజశేఖర్ పాల్గొన్నారు.




## దంపతులు పురుగులు మందు తాగిన ఘటనలో భార్య మృతి

**గోనెగండ్ల, జూలై20, ప్రభాతవార్త :** భార్య భర్తలు ఇద్దరు పురగులు మందు తాగి సంఘటనలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున భార్య అంజినమ్మ మృతి చెందినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. కట్టుకున్న భర్త మద్యంకు అలువాటు పడ్డాడు. భర్త పెట్టే భాధలు భరించలేక భర్య, భర్త ఎదురుగానే పురుగులు మందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకున్న సంఘటన ఈ నెల 2వతేదిన మండల కేంద్రమైన గోనెగండ్లలో జరిగింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు గోనెగండ్ల కురువ వీదిలో కురువ పెద్ద ఈరన్న, అంజినమ్మలు వ్యవసాయం చేస్తు, కూలీ పనులు చేస్తు జీవనం సాగించేవారు. వారికి ఇద్దరు అడపిల్లలు, ఒక కమారుడు ఉన్నారు. అయితే భర్త ఈరన్న ప్రతిరోజు మద్యం తాగి భార్యను వేధించేవాడు. అలాగే మద్యం తాగేందుకు భార్యడబ్బులు ఇవ్వకపోతే గొడవనే. మద్యం తాగేందుకు ఈరన్న దగ్గర డబ్బులు లేక పోవడంతో తన భార్య అంజినమ్మ తగ్గర ఉన్నాయని తెలుసుకున్న ఈరన్న భార్య దగ్గరకు వెళ్లి డబ్బులు అడిగారు. భార్య అంజినమ్మ తన దగ్గర డబ్బులు లేవని తెలిపింది. దీంతో ఇద్దరి మద్య వాగ్వాధం జరిగింది. భర్త ఈరన్న మద్యం తాగేందుకు తనకు డబ్బులు ఇవ్వక పోతే పురుగుల మందుతాగి చనిపోతానని భార్యను బెదిరించాడు. అగ్రహానికి లోనైన అంజినమ్మ నీవు పురుగుల మందు తాగి చనిపోవడదేనికి నేనే పురుగుల మందు తాగి చనిపోతానని కేకలు వేస్తు పొలంకు పిచికారి చేసేందుకు తీసుకువచ్చి ఇంట్లో ఉంచిన పురుగుల మందును భర్త ఈరన్న ఎదుటనే తాగింది. తన కళ్ల ముందరే భార్య పురుగుల మందు తాగడంతో అయోమయంకు లోనే భార్య తాగి వదిలివేసిన డబ్బాలో మిగిలిన పరుగుల మందును ఈరన్న తాగేశాడు. ఇద్దరు స్పృహకోల్పోయారు. దీన్ని గమనించిన కాలనీ వాసులు చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి భార్యభర్త ఇద్దరిని చికిత్సనిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యసేవల కోసం వానిరి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం అంజినమ్మ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి కురువ శంకరప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ఉంటుందా..ఊడుతుందా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకోవడంతోపాటు.. వచ్చే ఎన్నికల గురించి కూడా ఇప్పుడే మాట్లాడుతుండటం కాస్త ఆందోళనగానే ఉందని అంటున్నారట కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు. ఏడాదిలోనే పరిస్థితి ఇలా ఉంటే...... ఇక ముందు ముందు ఇంకెంత టైట్ అవుతుందోనని మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుకుంటున్నట్టు సమాచారం. దీంతో అవినీతి ఎమ్మెల్యేల్లో సైతం ఇదే రకమైన టెన్షన్ ఉందని అంటున్నారు. నియోజక వర్గంలో ఏం జరుగుతోందో ప్రతి విషయం సీఎం దృష్టికి వెళుతోందనే ఆందోళనలో ఉన్నారట టీడీపీ ఎమ్మెల్యేలు. సర్వే రిపోర్ట్ లో చాలామంది శాసనసభ్యుల మీద నెగెటివ్ ఫీడ్ బ్యాక్ ఉందని, అలాంటి వాళ్ళందరి మీద సీఎం నజర్ పెట్టారన్నది టీడీపీ ఇంటర్నల్ టాక్. ఇదే సమయంలో వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ మాటలు కూడా వినిపిస్తుండటంతో... ఇకనన్నా జాగ్రత్త పడాలని కొందరు అనుకుంటున్నట్టు సమాచారం. అయితే..... జరిగిందేదో జరిగిపోయింది. ఇకనైనా సైలెంట్ అవుదామని అనుకుంటారా.? లేక ఎలాగూ పెద్దాయనకు తెలిసిపోయింది కాబట్టి... వచ్చే ఎన్నికలనాటికి అప్పటి లెక్కలు అప్పుడు, ఇప్పుడు మన పాటికి మనం దున్నేద్దామని అనుకుంటారా అన్న చర్చలు సైతం నడుస్తున్నాయట పార్టీ వర్గాల్లో. మొత్తం మీద టీడీపీలో సర్వే ప్రకంపనలు మాత్రం గట్టిగానే ఉన్నాయంటున్నారు రాజకీయ పరిశీలకులు.

## విశ్వ హిందూ పరిషత్ జిల్లా అభ్యాస వర్గ

**: ధర్మ రక్షణ - దేశ భక్తి - హిందూ సమాజ జాగరణే లక్ష్యంగా పటిష్టమైన శిక్షణ**



**ఆదోని, జూలై 20, ప్రభాతవార్త :** విశ్వ హిందూ పరిషత్ ఆదోని పట్టణంలోని జిల్లా కార్యాలయంలో ఆదివారం నాడు జిల్లా అభ్యాస వర్గ(శిక్షణ తరగతులు) విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు అర్ధగిరి బసన్న గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కార్యదర్శి హనుమంత రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ హిందూ పరిషత్ ప్రాంత విశేష సంపర్క్ ప్రముఖ టి. ప్రతాప్ రెడ్డి, బజరంగ్దళ్ ప్రాంత సహ సంయోజక్ రవికుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి, జిల్లాస్థాయి నాయకులు స్పష్టంగా పేర్కొన్నదేమిటంటే, "విశ్వహిందూ పరిషత్ 60 సంవత్సరాల నుండి చేస్తున్న సేవా దృక్పథం ఆదర్శప్రాయంగా ఉండి, ప్రతి హిందువు ధర్మరక్షణలో భాగస్వామిగా మారాలి" అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్, మహిళా విభాగాల కార్యకర్తలకు ధర్మరక్షణ, సంఘటిత సమాజ నిర్మాణం, మరియు సంస్కృతి పరిరక్షణ విషయంలో స్పష్టమైన దిశా నిర్దేశం చేయబడింది. విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలకు సూచనలు అందజేశారు. 1.ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేయాలి 2.గోమాత, భూమాత, దేవాలయాల రక్షణ 3.మతాంతర మార్పిడులను ఎదుర్కొనాలి. 4.ధర్మ ప్రచారం, ఆలయ సంరక్షణ 5.పీఠాధిపతులు, ఆధ్యాత్మిక సంస్థలతో సహకార కార్యక్రమాలు కల్పించాలి అన్నారు. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ భజరంగ్ దళ్ కార్యకర్తల కర్తవ్యాలు, యువతలో ధర్మబలాన్ని పెంపొందించడం శారీరక శిక్షణ, వ్యాయామం, దేశ భక్తి శిబిరాలు, మతమార్పిడి, లవ్ జిహాద్ వంటి సమస్యలను ఎదుర్కొనడంలో చురుకైన పాత్ర, గణపతి ఉత్సవాలు, హనుమాన్ జయంతి, రామనవమి లాంటి హిందూ ఉత్సవాల నిర్వహణ, రక్తదానం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్క హిందువు తమ కర్తవ్యం గా భావించాలన్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళా విభాగం (దుర్గా వాహిని/మాతృ మండలి) కర్తవ్యాలు అలవర్చుకోవాలి విధానంపై సూచనలు అందించారు.. 1.మహిళల్లో ధర్మవిజ్ఞానం పెంపొందించాలి. 2.బాలసంస్కార్ వర్గాల ద్వారా సంస్కార విద్య ప్రసారం3.స్వీయ రక్షణ శిక్షణ. 4.భక్తి కార్యక్రమాలు, వ్రతాలు, గృహాల్లో ధర్మజాగృతి 5.మహిళా సంఘాలతో ఐక్యతగా సంఘటిత హిందూ సమాజ నిర్మాణం ప్రత్యేక సూచనలు తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు భీమిరెడ్డి, జిల్లా ప్రసార ప్రచార ప్రముఖ రెడ్డి ఉపేందర్ రెడ్డి, ఆదోని ప్రఖండ అధ్యక్షులు వీరన్న రావు, స్థాయి కీలక నేతలు రాధారెడ్డి, సీతారాములు, మల్లికార్జున రెడ్డి, అరుణమ్మ, ఎమ్మిగనూరు బజరంగ్దళ్ శ్రీరంగ, సంజీవ కుమార్, వీర్రాజు ,వివిధ మండలాల, గ్రామాల కార్యకర్తలు, మహిళా శ్రేణులు, యువత విస్తృతంగా పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె, జూలై 20, ప్రభాతవార్త :** పట్టణంలోని బీసీ గుర్రెడ్డి కాలనీ నందు నివాసం ఉంటున్న టీడీపీ కార్యకర్త విజయభాస్కర్రెడ్డి ఐదురోజుల క్రితం బైక్పై వెళ్తు మండలంలోని కొత్తపేట గ్రామంలో రహదారిపై కిందపడి చేతికి గాయం అవ్వడంతో నంద్యాల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, విజయభాస్కర్రెడ్డి నివాసంలో పరామర్శి ఆరోగ్యవిషయాలు అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రాఘవ, వార్డుమెంబర్ అల్తాఫ్, గోపాల్, జి హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహసీల్దార్ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మద్దికెర, జూలై20, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ గుండాల నాయక్ను శనివారంనాడు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడు పారా రాఘవేంద్ర కలిశారు. మండలంలోని ఎస్సీలకు ఉన్న భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆయన కోరారు.



## ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం..

**- సీపీఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బి.రామాంజనేయులు, ఎండీ ఆనంద్బాబు**

**ఆలూరు, జూలై20, ప్రభాతవార్త;** ప్రజా సమస్యలపై ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధమని సీపీఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బి.రామాంజనేయులు, ఎండీ ఆనంద్బాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆలూరు పట్టణంలోని జ్యోతిబసు భవనంలో రెండోరోజు సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం మారుతున్న రాజకీయ సమీకరణలను అర్థం చేసుని ప్రజా సమస్యలే అజెండాగా నాజియతీగా పనిచేస్తే పార్టీ నిరంతరం అభివృద్ధి చెందుతుందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని అత్యధిక కాలం కాంగ్రెస్, బీజేపీ పార్టీలే పరిపాలించాయన్నారు. కానీ పీడిత ప్రజల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదన్నారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులు కట్టబెట్టి దేశ సంపదను వారికి దోచి ఎపెడదుతోందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను సరిగా అమలు చేయకుండా గాలిలో మేడలు కడుతోందన్నారు. ప్రజలను మభ్య పెడుతోందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న వేదావతి, నగరడోణ రిజర్వాయర్లను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కె.పి.నారాయణస్వామి, కృష్ణ, మైన, వెంకటేశ్వర్లు, షాకీర్, షేకున్బి, విఠల్, ఈరన్న, శేఖర్, గోవర్ధన్, ధనుంజయ పాల్గొన్నారు.




## పథకాలు కాదు ప్రాజెక్టులు ముఖ్యం..!

**: రాయలసీమ రాజకీయ నాయకులకు పదవులు కావాలి కానీ రైతుల సమస్యలు పట్టవా..?**
**: ఆదోనిలో ఘనంగా జిల్లా జల సాధన సమితి సదస్సు విజయవంతం**

**ఆదోని, జులై 20, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా ఆదోని పట్టణ పరిధిలో లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కర్నూలు జిల్లా జలసాధన సమితి సదస్సుకు ముఖ్యఅతిథిగా రాయలసీమ జిల్లా సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి పాల్గొని రాయలసీమ రాజకీయ నాయకుల పై పలు విమర్శలు సంధించారు, ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సింది పథకాలు కాదని ప్రాజెక్టులు అని తెలిపారు, ప్రతి రాజకీయ నాయకులు రైతే రాజు అని ఏనాడు కూడా రైతుని ఆదుకునే పరిస్థితి కనిపించడం లేదని రైతుకు ముఖ్యంగా కావలసింది సాగునీరు తాగునీరు అని రాయలసీమ కరువు ప్రాంతం కాదని రాయలసీమకు ప్రాజెక్టులు లేక కరువు ప్రాంతంగా మారిందని, ఈ రాజకీయ నాయకులు కరువు ప్రాంతమని ప్రజలను మభ్యపెడుతూ... ప్రాజెక్టులు మన రాయలసీమలోనే ఏర్పాటు చేస్తే ప్రతి ఎకరాకు నీరు అందుతుందని అన్ని ప్రాంతాల్లో లాగా మన రాయలసీమ ప్రాంతంలో కూడా సమానంగా వర్షపాతం నమోదవుతుందని వర్షపు నీటిని నిల్వ ఉంచుకోవడానికి చెరువులు చిన్నచిన్న ఆనకట్టలు నిర్మిస్తే నీటిని వృధా చేసుకోకుండా ప్రతి పంటకు నీరు అందుతుందని తెలిపారు రాయలసీమ రాజకీయ నాయకులకు పదవులు ముఖ్యమని ప్రాజెక్టులు కాదని ఎద్దేవా చేశారు నంద్యాల జిల్లా పర్యటనలో జల హారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాయలసీమలో ఎన్నడు లేని విధంగా అత్యధిక సీట్లు రాయలసీమ నుండే వచ్చాయని రాయలసీమ ని సస్యశ్యామలం చేస్తాను అనడం సంతోషకరమైన విషయమని త్వరలో కమిటీని నిర్ణయిస్తే మా అభిప్రాయాన్ని కూడా అధిష్టానానికి తెలియజేస్తామని ఆయన తెలియజేశారు, తుంగభద్ర నది మా పంటలకు దగ్గరలో ఉన్న మా పంట పొలాలకు నీరు రావడంలేదని, ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలంలో 33 గ్రామాలకు త్రాగడానికి నీరు కూడా లేక ఇబ్బందికరంగా మారిందని, కేవలం 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న హంద్రీనీవా కాలువ నుండి త్రాగునీరుని అందించాలని కోరారు, త్రాగునీరు అందించే బాధ్యత మొత్తం ప్రజాప్రతినిధులదే అని ఆయన గుర్తు చేశారు, ముఖ్యమంత్రి ఆవేదనతో ప్రాజెక్టులపై మాట్లాడడం సరికాదని ఆలోచనతో మాట్లాడాలని రాయలసీమకు రావలసిన సాగు త్రాగు నీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జల సాధన సమితి కన్వీనర్ శేషాద్రి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు హాలిగేర కేశం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వేదావతి ప్రాజెక్ట్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, సుజ్ఞానమ్మ, మనీ, శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి యువజన మహిళా సంఘాల జనసేవ దళ్ కవాతు

**కర్నూలు విద్య, జూలై 20, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ కర్నూలు జిల్లా 24వ మహాసభ విజయవంతం చేయాలని ఆదివారం దేవనగర్ రైల్వేగేట్ వద్ద వున్న గుడ్షప్పర్డ్ స్కూల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు విద్యార్థి యువజన సంఘాల ఆద్వర్యంలో జనసేవ దళ్ కవాతు నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం వద్ద విద్యార్థి యువజన జనసేవదల్ కార్యకర్తలనుద్దేశించి సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలు నడిపి భూమి కోసం, భుక్తి కోసం సాయుధ పోరాటాలు నడిపి లక్షల ఎకరాలు పేదలకు పంచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లాలో లక్షలాది మందితో శతజయంతి ఉత్సవాలు డిసెంబర్ 25 నిర్వహించడం జరుగుతుందని అలాంటి ఉత్సవాలను విజయవంతం చేయాలని విద్యార్థి, యువజన మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు, జనసేవదల్ కవాతుతో తర్ఫీదు పొంది ఉత్సవాలను జయప్రదం చేయడమే కాకుండా ప్రకృతి వైపరిత్యాల సంభవించినప్పుడు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా 24వ మహాసభలు ఆగష్టు 9,10,11 తేదిల్లో కర్నూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎన్ లెనిన్బాబు, జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, కె జగన్నాదం, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాల సారథి చంద్రన్న

**- టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి - చూడిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**

**కౌతాళం రూరల్, జూలై20, ప్రభాతవార్త;** సంక్షేమ పథకాల సారథి సీఎం చంద్రబాబునాయుడు (చంద్రన్న) అని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అమలు చేసిన తల్లికి వందనం పథకంతో రాష్ట్రంలో రికార్డు సృష్టించామని టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం మండలలోని చూడి గ్రామంలో సుపరిపాలనలో తలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రాఘవేంద్రరెడ్డి పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలను ఆరా తీశారు. తల్లికి వందనం పథకంలో ఇంట్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం డబ్బులు వచ్చినట్లు ప్రజలు తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాఘవేంద్రరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అడివప్పగౌడ్, పట్టాభి, యువ నాయకులు సతీష్నాయుడు, సురేష్నాయుడు, సౌద్రి బసవ, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెరువుపల్లెలో భారతకమ్యూనిస్టు గ్రామశాఖ ఎంపిక

**-చెరువుపల్లె గ్రామ సిపిఐ కార్యదర్శిగా రామాంజనేయులు**

**బనగానపల్లె, జూలై 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెరువుపల్లెలో బారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి శివయ్య, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ చెరువుపల్లె గ్రామశాఖను ఆదివారం ఎంపిక చేయడం జరిగింది. గ్రామశాఖ కార్యదర్శిగా రామాంజనేయులు, సహాయ కార్యదర్శులుగా లక్ష్మీమద్దిలేటి రమేష్, సభ్యులుగా సుభాష్, నాగశేఖర్, ఉశేన్సా, సుబ్బరాయుడు, బాలకుల్లాయి, కె ఆంజనేయులు, వెంకటరమణ, వుశేనయ్యలతో 11 మందితో గ్రామశాఖ ఏర్పాటుచేశారు. సిపిఐ మద్దిలేటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రిస్వామి, ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె చందు, నాగార్జున పాల్గొన్నారు.



## కళ్యాణ మండప నిర్మాణానికి లక్షరూపాయల విరాళం

**రుద్రవరం, జూలై 20, ప్రభాతవార్త:**



మండల కేంద్రం రు ద్రవరం నుంచి అప్పనపల్లెకు వెళ్లె ప్రధాన రహదారిలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండప నిర్మాణానికి శిరివెళ్ల గ్రామ వాస్తవ్యులు బుల్లి నాగేష్ దంపతులు ఆదివారం లక్షరూపాయలు విరాళాన్ని ఆలయ నిర్వాహకులు అయినటువంటి ఆలయ చైర మ్న్ సింగతల మధుసూధన్రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహుడులకు వారు అందజేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఇంకా ఏవరైనా కళ్యాణమండప నిర్మాణం కొరకు దాతలు ఉంటే విరాళాలు అందజేసి అటు ఆలయ ఇటు కళ్యాణమండప అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

## అధిక వడ్డీలు తీసుకుంటే చర్యలు తప్పవు సిఐ రమేష్ బాబు

**కొలిమిగుండ్ల, జూలై 20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మల్లిఖార్జునరెడ్డి అనే వ్యక్తికి తాడిపత్రి పట్టణానికి చెందిన అనిల్కుమార్రెడ్డి అనే వ్యక్తి అధిక వడ్డీకి డబ్బులు ఇచ్చి మల్లిఖార్జునరెడ్డి సమయానికి డబ్బులు చెల్లించకపోవడం చేత చంపుతానని బెదిరించి మానసిక వేదనకు గురిచేస్తున్నారని మల్లిఖార్జునరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడిపత్రికి చెందిన అనిల్కుమార్రెడ్డిపై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ ఎం రమేష్బాబు తెలిపారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలో ప్రజలకు అధిక వడ్డీలకు ఇచ్చి ప్రజలను వేధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## నేడు దుద్యాలకు మంత్రి రాక

**కొత్తపల్లె, జూలై 20, ప్రభాతవార్త :** సోమవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామానికి సోషియల్ వేల్ఫేర్ వికలాంగుల సీనియర్ సిటిజన్ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి వస్తున్నట్లు ఎంపీడిఓ మేరి ఆదివారం తెలిపారు. గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకుజరిగే సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొననున్నట్లు చెప్పారు. ప్రతిశాఖకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఉచిత రక్తనాళాల, కంటి ఆపరేషన్‌ల మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

- అవోపా, వామ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహణ - 358 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు - దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా, వామ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన రోగులు - సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటా ; ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్



**ఆదోనిలీగల్, జూలై20, ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత రక్తనాళ, కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరానికి రోగులు, ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్ నంద్యాల మరియు ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) సహకారంతో ప్రముఖ ఎన్ఆర్ఐ, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కాకుబాన్‌నగేష్‌సౌజన్యంతో ఉచిత రక్తనాళాల వైద్య పరీక్షల శిబిరం, మెగా కంటి ఆపరేషన్ల మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశరు. దాదాపు 358 మంది రోగులు




పాల్గొన్నారు. ఏషియన్ వాస్కులర్ ఆసుపత్రికి చెందిన వాస్కులర్ వైద్య నిపుణులు డాక్టర్‌లు అనిల్, సాయితేజ, శాంతిరాం ఆసుపత్రి నంద్యాలకు చెందిన డాక్టర్ సురేష్‌తో పాటు ఐదు మంది వైద్య బృందం రోగ నివృత్తికై సలహాలు, వైద్య పరీక్షలు నిర్వహించారని దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, ఆదోని అవోపా మరియు వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. అర్హులైన వారికి డాక్టర్‌ల సలహాల మేరకు రూ.4500 విలువైన కలర్ డాప్లర్ టెస్టులు, 2డీ ఎకో, రక్తనాళాల పరీక్షలు, ఎకో పరీక్షలు మొదలైన పరీక్షలు చేశారన్నారు. అవసరమైన 76 మంది ఉచిత కంటి ఆపరేషన్లకై నంద్యాల శాంతిరాం ఆసుపత్రికి వెళ్తారన్నారు. ఈ సందర్భంగా దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. వామ్, అవోపా సహకారంతో తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. పుట్టిన ప్రాంతం ఆదోనికి, ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమన్నారు. పరీక్షలు చేయించుకున్న రోగులు దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా, వామ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా రాచోటి సుధాకర్, అవోపా మరియు వామ్ కార్యదర్శులు డైమండ్ రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, మెంబర్లు రత్నయ్య, రాధాకృష్ణ, రవికుమార్, శ్రీధర్, అంజి, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, అవోపా మరియు వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, నాయకంటి శ్రీదేవి, సభ్యులు మైత్రేయి మణి, సంతోషి, ప్రసన్న పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా మానవాళికి అందించిన సేవలు చిరస్మరణీయం



**కోవెలకుంట్ల, జూలై 20, ప్రభాతవార్త :** భవాన్‌సత్యాసాయి బాబా మానవాళి అందించిన సేవలు చాలా చిరస్మరనీయమని డాక్టరు శివారెడ్డి అన్నారు. నవంబరు 23నజరుగనున్న సత్యసాయి బాబా జన్మదినమును పురస్కరించకుని 100 రోజుల పండుగ కార్యక్రమాన్నికోవెలకుంట్లలో డాక్టరు శివారెడ్డి నేతృత్వంలో అదివారము చేపట్టారు. అదివారము సాయి మందిరములో పూజా కార్యక్రమాలు అనంతరము అన్నదాన కార్యక్రమము చేపట్టారు అనంతరము సాయంత్రము సాయి బాబా చిత్రపటాన్ని మేళ తాళాలతో ఊరేగించారు.

# గోల్డ్‌మెడల్ సాధించిన క్రీడాకారులకు ఘన సన్మానం

**చాగలమర్రి, జూలై 20, ప్రభాతవార్త ః**



రాష్ట్రస్థాయి బెస్‌బాల్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన నంద్యాల జిల్లా జట్టును కర్నూలు ఉమ్మడి కర్నూలు బెస్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ షేక్ బాబులాల్ నూతనంగా ఎన్నికైన నంద్యాల జిల్లా బెస్‌బాల్ అధ్యక్షులు చక్రం మహమ్మద్ షబ్బీర్‌లు ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక పట్టణంలోని పెద్ద మకానం సమీపంలో ఉన్న వైసీపీ కార్యాలయంలో రాష్ట్రస్థాయి బెస్‌బాల్ పోటీల్లో విజేతలైన నంద్యాల జిల్లా క్రీడాకారుల అభినందన సభ రాష్ట్ర బెస్‌బాల్ సంఘం కార్యదర్శి మల్లిఖార్జునరెడ్డి లీగల్ అద్వయిజర్ మాదవరావుల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి బెస్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా ఛాంపియన్ కప్పుతో బంగారు పతకాలు సాధించారన్నారు. అనంతరం క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. బెస్ బాల్ అసోసియేషన్ కార్యదర్శులు రమణయ్య, సుబ్బయ్య,వివిధ జిల్లాల అసోసియేషన్‌కార్యదర్శులు నాయక్, నవీన్‌కుమార్‌రెడ్డి, పెద్దిరెడ్డి, నారాయణరెడ్డి, జిల్లా పిఈటిల సంఘం అధ్యక్షుడు నాగేంద్ర, వైసీపీ నాయకులు, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫీ,ముల్లా ఖాదర్ బాష, షబ్బీర్, మండల యూత్ అధ్యక్షులు పెయింటర్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, గేట్ల మాబు, బురానుద్దీన్, షేక్షా, వివిధ పాఠశాలల వ్యాయామ సంచాలకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యతోనే యువత ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు



**చాగలమర్రి, జూలై 20, ప్రభాతవార్త ః** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినట్లయితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మండల విద్యాశాఖాధికారి న్యాయంతుల్లా, అపుస్మా తాలూక అధ్యక్షులు అమీర్ బాషాలు తెలిపారు. ఆదివారం చాగలమర్రి పట్టణంలో చైతన్య భారతి ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలల విద్యార్థుల అభినందన సభ ఆ పాఠశాల కరస్పాండెంట్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా 10వ తరగతి ఫలితాల్లో 584 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన అంబికాశ్రీ, 579 మార్కులు సాధించి మండలంలో మూడవస్థానంలో కనిష్‌తేజలను ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యతో ఎంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో అపుస్మా కార్యదర్శి జఫార్, ఎవో చంద్ర కళ, శారద, చంద్రమౌళి, విశ్రాంత ఏఎస్ఐ వెంకటసుబ్బయ్య, హెచ్ఎం మహమ్మద్‌రఫీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# జిల్లాలో బెస్‌బాల్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తా

**చాగలమర్రి, జూలై 20, ప్రభాతవార్తః**



నంద్యాల జిల్లాలో బెస్‌బాల్ అభివృద్ధి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నంద్యాల జిల్లా నూతనంగా నూతనంగా ఎన్నికైన బెస్‌బాల్ అధ్యక్షులు చక్రం మహమ్మద్ షబ్బీర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర బెస్‌బాల్ సంఘం కార్యదర్శి మల్లిఖార్జునరెడ్డి, లీగల్ అద్వయిజర్ మాధవరావు, ఉమ్మడి కర్నూలు బేస్‌బాల్ సంఘం చైర్మన్ షేక్ బాబులాల్, ఆధ్వర్యంలో జిల్లా బెస్‌బాల్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా బెస్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా చక్రం షబ్బీర్, ఉపాధ్యక్షుడిగా పెద్దిరెడ్డి, కార్యదర్శిగా సుబ్బయ్య, కోశాధికారిగా మల్లయ్య, ఈసి సభ్యులుగా అబుబకర్, షాహిర్, అల్తాఫ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతనకార్యవర్గాన్ని వివిధ పాఠశాలల వ్యాయామ సంచాలకులు, ఉపాధ్యాయులు క్రీడాకారులు నూతనంగా ఎన్నికైన కమిటీని సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు క్రీడాకారులు, బెస్‌బాల్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన కంపచెట్లు

- పట్టించుకోని అధికారులు

**తుగ్గలి, జూలై 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి చెరువు కట్టపై ప్రధాన రహదారి రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగి ప్రమాదాలకు నిలయంగా మారాయి. నిత్యం జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని చెట్లను తొలగించకుండా సంభంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ రహదారిపై రోజుకు వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతాయి. మలుపు



ఉండడమేకాక కంపచెట్లు భారీగా పెరిగి పోవడంతో ఎదురుగా వచ్చే వాహానాలు కనపడక తరుచుకుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడమే కాక తరుచుగా వాహానల దారులు గొడవలు కూడా పడుతున్నారని ప్రజలు తెలిపారు. కావున ఇప్పటికైన ఆర్అండ్‌బి అధికారులు స్పంధించి ఉంపచెట్లను తొలగించి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరారు.

# సుపరిపాలనతో పేదల బతుకుల్లో వెలుగు

**తుగ్గలి, జూలై 20, ప్రభాతవార్త :**



ఏడాది సుపరిపాలనలో పేదల బతుకుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని టిడిపి కార్య నిర్వహాణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర నాయకుడు బత్తిన వెంకట్రాముడు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిని చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ఇంటింటా సంక్షేమం..పల్లెపల్నె ప్రగతి చూపిస్తాం అంటు ప్రధాన హామీలను సి.ఎ.చంద్రబాబు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏడాది పాలనలో వృద్దుకు పెంచిన పించన్,దీపం, తల్లికి వందనం, మెగా డియస్సీలను ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అన్నదాత సుఖీభవ పమలు చేసేందుకు కసరత్తు పూర్తి కావడం జరిగిందన్నారు. ఉపాధ్యాక్షుడు వెంకటరాముడు చౌదరి, బీసీసెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, మాజీ ఎంపిటీసి శ్రీనువాసులు, శ్రీనివాసగౌడ్,మిద్దె వెంకటేష్,చక్రపాణి, శ్రీరాములు,ఫీల్డ్ అసిస్టెంట్ హేమాద్రినాయుడు పాల్గొన్నారు.

# ఎం.పి.ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన లిబరేషన్‌పార్టీ




**నందికొట్కూరు, జూలై 20, ప్రభాతవార్త :** మిడుతూరు ఎత్తిపోతల పథకం ఏర్పాటుకు నిధులు విడుదలపై సిపిఐ(ఎం..ఎల్) లిబరేషన్ పార్టీ ధన్యవాదాలు తెలిపింది. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి. వెంకటేశ్వర్లు మాట్లాడుతు ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్యలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇన్నేళ్ళుగా మిడుతూరు మండల రైతుల కలగా మారిన ఎత్తిపోతల పథకం ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. అయితే ఇటీవలే మల్యాల హంద్రీనీవా సుజల స్రవంతికి నీటిని వదిలేందుకు వచ్చిన సి,ఎం. రూ.60 కోట్లు కేటాయించడాన్ని ఆయన స్వాగతిస్తు ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం కోసం వామపక్షాలు ఎన్నో ఆంధోళనలు చేపట్టిందన్నారు. ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేసి యుద్ద ప్రాతాపదికన సర్వేలు చేపట్టి పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. నాయకురాలు ఎస్.బీబీ, ముర్తుజాబి, నాయకులు స్వామన్న, వి.సుధాకర్ పాల్గొన్నారు.

# 12వ పిఆర్సి కమిషన్‌ను వెంటనే నియమించాలి

- 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలి - ఎస్టీయు జిల్లా అధ్యక్షులు గోకారి




**కర్నూలు విద్య, జూలై 20, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు సంబంధించిన 12వ పిఆర్సి కమిషన్ను నియమించి నిత్యావసర పెరుగుదలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని సిపిఎస్, జిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలుచేయాలని, పెండింగ్ కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్టీయు భవన్ నందు ఎస్టీయు ద్వితీయ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర పూర్వపు ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న జిల్లా గౌరవ అధ్యక్షుడు సి రమేష్‌లు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత వ్రం నిర్లక్ష్యదోరణిలో వెళ్తున్నాయన్నారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా 30శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలనా న్నరు. పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను మంజూరు చేయాలని, 11వ పిఆర్సీ బకాయిలు మంజూరు చేయాలని, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయలని ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి పాఠశాల సహాయకులు జూనియర్ లెక్షరర్‌గా పదోన్నతులు కల్పించాలన్నారు. ఈకార్య క్రమంలో జిలా ్లప్రధాన కార్యదర్శి పికే జనార్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి వెంకటేశ్వర్లు, బి నాగరాజు, బి సుంకన్న, ఆర్థిక కార్యదర్శి ఐ రాంమోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నాగేంద్రప్ప, మహాదేవప్ప, మండల నగరపాలక, పురపాలక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడే మండల సర్వసభ్య సమావేశం

**ఆస్పరి, జూలై 20, ప్రభాతవార్త :** ఈ నెల 21న ఎంపిపి సుంకర ఉమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించ బడుతుందని ఎంపిడివో గీతావాణి తెలిపారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతు సమావేశంలో ప్రధానంగా మంచినీటి సమస్య, రెవెన్యూ వ్యవసాయం,విద్య,వైద్యం,ఉపాధిహామీ పథకం, విధ్యుత్,వెలుగు,ఐసిడిఎస్ తదితర అంశాలపై సమావేశంలో ప్రజా ప్రతినిధులు జడ్పీటిసిలు, సర్పంచులు, ఎంపిటీసిలు హాజరై చర్చిస్తారని కావున



అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో తప్పని సరిగా హాజరు కావాలని ఆమె తెలిపారు.

# జీవన ఎరువుల వాడి.. రసాయనిక ఎరువులు తగ్గించండి - ఏఓ పవన్‌కుమార్



**వెలుగోడు, జూలై20, ప్రభాతవార్త :** రరైతులు జీవన ఎరువులు పచ్చిరొట్ట పైర్ల వాడడం ద్వారా 35శాతం రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చని బండిఅత్మకూరు వ్యవసాయాధికారి పవన్‌కుమార్ అదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు జీవన ఎరువులు ద్వారా మట్టికి జీవం నేలసారం పెంచుతూ, నేల నిర్మాణం పటిష్ఠం, అరోగ్యకరమైన నేల తయారై నేలలో పోషకాలవృధాను తగ్గించడంతో పాటు సాగు ఖర్చులు అదా చేయవచ్చఅన్నారు. జీవన ఎరువులైన రైజోబియం, అజోటోబాక్టర్, లజోస్పైరిల్లం, బ్లూగ్రీన్ అల్గే, అజోల్లా, మైకోరైజాలవల్ల వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కకు ఉపయోగపడుతుందన్నారు. ఫాస్పరస్ కరిగించు ఎరువులు మరియు పోటాష్ కరిగించు ఎరువులు నేలలోని పోషకాలను కరిగించి పంటకు అందిస్తాయన్నారు. జీవన ఎరువులు కాలపరిమితి 6-12 నెలల గడువు మించని ఎరువులువాడాలన్నారు. రసాయనిక ఎరువులు కీటక నాశకాలతో కలిపి వేయకూడదు నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వాడటం మంచిదని అయన తెలిపారు. రైతులకు మరింత సమాచారం కొరకు మీ స్థానిక రైతు సేవా కేంద్రాల యందు సంప్రదించాలని అయన కోరారు.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే విమర్శలు

- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ, జూలై20, ప్రభాతవార్త;** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే విరుపాక్షి అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాల అమలులో టీడీపీ కూటమి ప్రభుత్వం ముందుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా కుంగదీసిందన్నారు. ఓ వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తూ, ప్రజలకు సంక్షేమ



పథకాలను అందిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# టీడీపీ ప్రభుత్వంతోనే అన్నివర్గాలకు న్యాయం

- టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్

**దేవనకొండ, జూలై20, ప్రభాతవార్త ;** టీడీపీ ప్రభుత్వంతోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని దేవనకొండ మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమానికి మాత్రం సీఎం పెద్ద పీట వేశారన్నారు. వచ్చే నాలుగేళ్లలో ఆలూరు



నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా పింఛన్ల రెట్టింపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్‌లు అమలు, అన్నదాత సుఖీభవ తదితర పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని

- ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు డిమాండ్



**ఆలూరు, జూలై20, ప్రభాతవార్త;** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఎస్టీయూ ద్వితీయ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి వివిధ సమస్యలపై రాష్ట్ర కార్యవర్గానికి నివేదించారు. 12వ పీఆర్సీ నియామకం, మధ్యంతర భృతి, డీఏలు, సరెండర్ లీవ్, పెండింగ్ బకాయిల మంజూరులో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వీడి ఉద్యోగులకు మేలు చేయాలన్నారు. సీసీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్నారు. ఉద్యోగుల పదోన్నతులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

# ష్యూరిటి దేవుడేరుగు మోసమే గ్యారెంటీ..!



**- మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి**

**రుద్రవరం, జూలై 20, ప్రభాతవార్త:** ప్రస్తుత కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు నమ్మశక్యం కానీ అలివికాని వాగ్దానాలను ఇచ్చి బాబు ష్యూరిటి మీ భవిష్యత్తుకు గ్యారెంటి అనే నినాదంతో గద్దెనెక్కి ఇచ్చిన ఒక్క హామిని నేరవ్చేకుండా మోహంచాటేసుకోవాల్సి న దుస్థితిలో ఉండడంతో ష్యూరిటి కథ దేవుడేరుగు మోసం గ్యారెంటి అని రాష్ట్రంలో ప్రజలు విమర్శిస్తున్నారని వైఎస్సా ర్‌సీపీ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అమ్మవారిశాల మండపంలో మండలస్థాయినాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమె ్మల్యే గంగుల మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు అదిచేస్తాం ఇదిచేస్తాం అని చెప్పి ఇవాళ నియోజవర ్గంలో చేసేదంతా అక్రమాలు అవినీతే తప్ప ప్రజలకు చేసిందంటూ ఏమి లేదన్నారు. జరుతున్న అన్యాయాలపై అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికి అధికారులు మాత్రం చర్యలు తీసుకోవాలంటే హడలిపోవాల్సి న దుస్థితి ఏర్పడిందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు బాబు చేసిన గ్యారెంటీ మోసాలను ఎప్పటికప్పుడు విసృ్తస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు ప్రతిఒక్కరు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మబ్బు బాలస్వామి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్‌లు ఎర్రం నరసిరెడ్డి, గంధం వీర రాఘవరెడ్డి, మండల కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, డి కొట్టాల సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ కో అప్సన్ సభ్యులు జాకీర్ ఉశేన్, వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం పుల్లయ్య, నూకల కృష్ణమూర్తి, నంబర్ 1 వుశేని, గఫూర్‌సాహేబ్, పోషం లక్ష్మికాంతరెడ్డి, కాతా చంద్రశేఖర్, రమణారెడ్డి, రమణ, మోహన్‌రెడ్డి, గొల్ల పెద్దన్న, లింగందిన్నె మోహన్‌రెడ్డి, హరినారాయణ, నవరం నాగమణి, తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# అనస్థీషియా మరియు ఆపరేషన్ థియేటర్ టెక్నాలజిస్ట్స్ డే..

**కర్నూల్ హాస్పిటల్ జూలై 20 ప్రభాతవార్త :** ఈ రోజు జూలై 20న జాతీయ అనస్థీషియా మరియు ఆపరేషన్ థియేటర్ టెక్నాలజిస్ట్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని అనస్థీషియా టెక్నాలజిస్టులకు సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. అనస్థీషియా టెక్నాలజిస్టులు అన్ని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అత్యవసర వైద్య సేవలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరి నిరంతర సేవల వల్ల రోగులు త్వరితంగా కోలుకోవడంలో, ఇన్ఫెక్షన్లను నివారించడంలో, ప్రాణాలను రక్షించడంలో విశేష సహకారం అందుతోంది. ఈ సందర్భంగా ఈరోజు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అనిస్తీసియా హెచ్ ఓ డి డాక్టర్ విశాల మేడం కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అనస్థీషియా టెక్నాలజిస్టులు ఎంతో కీలకంగా పనిచేస్తు న్నారని, వారి పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసేందుకు ప్రయత్నించాలనిపిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ లెటర్ పంపుతానని



అన్నారు. డాక్టర్ డివి రామ శివ నాయక్ మాట్లాడుతూ అనస్థీషియా టెక్నాలజిస్టులు ఐసీయూ మరియు ఎమర్జెన్సీ విభాగాలలో అత్యంత కీలకంగా పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఇంకా మంచి సేవలతో రోగులకు మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వం వీరి పోస్టులను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హెచ్. ఓ. డి డాక్టర్ విశాల ప్రొఫెసర్ డాక్టర్ డివి రామ శివ నాయక్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల సారయ్య రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎస్. దినేష్ అనస్థీషియా టెక్నాలజిస్టు ఉద్యోగులు విజయ్, కుమారి, రేణుక, రాధా, సుధాకర్ మరియు., బీఎస్సీ డిప్లొమా అనస్థీషియా టెక్నాలజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాబుగారూ సూపరు సిక్సు పథకాలు ఏమైనాయి: కాటసాని

**: పథకాల గురించి ప్రశ్నిస్తే అక్రమ కేసులా**

**: కూటమి ప్రభుత్వంలో అత్యాచారాలు..అఘాత్యాలు**

**: ప్రశ్నించే నాయకుడు ప్యాకేజి నాయకుడు అయ్యాడా..?**




**కోవెలకుంట్ల, జూలై 19, ప్రసభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబుగారూ సూపరు సిక్సు పథకాలు ఏమైనాయని బనగానపల్లె మాజీ యంయల్ఎ కాటసాని రామిరెడ్డి ప్రశ్నించారు. అదివారము నియోజక వర్గంలోని కోవెలకుంట్ల, సంజామల మండలాల్లో కార్యాకర్తల సమావేషము నిర్వహించారు ఈసందర్బము అయనఅదికార పార్టీపై ప్రశ్నల వర్షాని కురిపించారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలన్ని చేసి అదికారము చేపట్టారు అవి అన్ని ఏమైయాని బాబుగారూ అంటు వ్యంగాశ్రాలు పలికారు. ముఖ్యంగా రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటు అయిన్పటి నుండి అరాచకాలు, అఘాత్యాలు అదికమొ అయ్యామయి అన్నారు. పథకాల గురించి ఎవరైన ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టుతున్నారని అరోపించారు. ప్రశ్నించాల్సి న నాయకుడ ప్యాకేజి స్టారు అయ్యాడని అరోపించారు. అసెంబ్లీలో వైయస్‌అర్‌పార్టికి ప్రతి పక్ష హోదాఇవ్వలేదన్నారు. అక్రమ కేసులు బనాయిస్తున్న అదికారులు బారీ మూల్యము చెల్లించుకోక తప్పదన్నారు. మేము ఎల్ల కాలం ప్రతి పక్షంలో ఉండము మేము అదికాములోకి వస్తాం అప్పుడు 2.0 మొదలు పెడతామన్నారు. ఏ ఒక్కరి వదలి పట్టమన్నారు. నియోజక వర్గంలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అయన చెప్పారు. ఈకార్యక్రమము క్రాహార్శవర్ధరెడ్డి బీమిరెడ్డిప్రతాపరెడ్డి చికెపల్లి ప్రసాదరెడ్డి, దిల్కుభాష, అమడాల బాస్కరరెడ్డి, యల్‌విసుదాకరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# రాక్షస పాలన పోయి..చంద్రన్న రాజ్యం వచ్చింది

**ఆస్పరి, జూలై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రన్న రాజ్యం వచ్చిందని తేదేపా రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో మాజీ సర్పంచ్ వరదరాజులు, పద్మావతి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వైకుంఠ జ్యోతికి స్తానికులు ఘన స్వాగతం పలికి శ్రీసిద్ధరామేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్. టి. ఆర్. చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తేదేపాతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త నాయకులకు అనుగుణంగా పని చేయాల్సి ఉందని, తండ్రికి అడుగుజాడల్లోనే తనయుడు నారా లోకేష్ కూడా తనదైన శైలిలో అభివృద్దికి బాటలు వేస్తున్నారన్నారు. టిడిపిలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు



గుర్తింపు ఉంటుందని, క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీయే అన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో అలూరు నియోజకవర్గంలో అన్ని పంచాయితీల్లో టిడిపి జెండాను ఎగురవేయాలని ఆమె కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అభివృద్ధి ప్రజల కష్టాలు తెలుసుకొని వాటిని పరిష్కారించేందుకు ప్రతి కార్యకర్త నాయకులు ముందుకు వచ్చి వారి సమస్యలు పరిష్కారించే విధంగా కార్యాచరణ రూపుదిద్దుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంగనపల్లి మనోహార్, నెట్టప్ప, చెన్నంపల్లి తిమ్మప్పచౌదరి, శీనప్ప, వెంకటేష్, విక్రమ్, హారీష్, జీవన్‌కుమార్, మాజ ఎంపిపి వెంకటేశ్వర్లు, తంగరడోన ఎంపిటిసి నరసప్ప, సోమలింగ, సుదర్శన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అబద్ధాల సిఎంగా మారారు




**ప్యాపిలి జూలై20ప్రభాతవార్త:** అమలు కాని హామీలను ఇచ్చి చంద్రబాబునాయుడు అబద్దాల ముఖ్య మంత్రిగా మారారని వైకాపా నాయకులు అన్నారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఆదివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. వైఎస్. జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ పథకాలను ఇస్తామని నమ్మబలికి చంద్రబాబు ప్రజలను నట్టేట ముంచారని ధ్వజమెత్తారు. బాబు షూరిటీ భవిషత్తుకు గ్యారంటీ అని అధికారంలోకి వచ్చారని, అయితే ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, పోతుదొడ్డి కృష్ణమూర్తి, కమతం భాస్కరరెడ్డి, రామచంద్రరెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, రాజా మురళి, బోరెడ్డి రామచంద్రరెడ్డి, గండికోట చిన్న రామాంజనేయులు, నాగభూషణంరెడ్డి, బోరెడ్డి రఘునాథరెడ్డి, చిన్న సుంకయ్య, బోరెడ్డి ప్రభాకరరెడ్డి, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు....

# రాష్ట్రప్రభుత్వం ప్రజలపై మోయలేని అప్పుల బారం

**- రాష్ట్రంలో సంవత్సరకాలంలో సంక్షేమం శూన్యం**

**- నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త ధారా సుధీర్**

**- వైసిసి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి**

**పగిడ్యాల, జూలై 20, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోయలేని అప్పులబారం వేస్తుందనీ, సంవత్స రకాలంలో రాష్ట్రంలో సంక్షేమం మాత్రం శూన్యమనీ నందికొట్కూరు నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ ధరా సుధీర్ అన్నారు. పగిడ్యాలలో ఆదివారం " బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ " ఇంటింటికి వంచన కార్యక్రమము నిర్వహించారు. పగిడ్యాల జెడ్పీటిసి పుల్యాల దివ్య, వైసిపి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర ్భగా నందికొట్కూరు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెచ్చి ప్రజలపై మోయలేని భారంవేస్తుందికానీ, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినదిమాత్రం శూన్యమన్నారు. అప్పులు తెస్తున్నారు కానీ ఆఅప్పులు కట్టవలసింది ప్రజలేననీ రా ష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి జోబులో నుంచి కట్టలేరన్నారు. సంవత్స రరాలంలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మెడికల్ కాళాశాలలు ఏర్పాటు చేశారా. షిప్‌యార్డులు ఏర్పాటు చేశారా పరిశ్రమలు ఏర్పాటు చేశారాఅని ప్రశ్నిస్తున్నామన్నారు. వ్యవసాయ అధారితదేశం అందులో మన రాష్ట్రం కూడానువ్యవసాయంపై ఎక్కువశాతం ఆధాపరడి జీవన యానం సాగిస్తున్నారన్నారు. అయితే సకాలంలో రైతులకు యూరియా అందజేయడంలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంవిఫలం చెందిదనీ ఆరోపించారు. 10 రోజులలో రైతులకు కావలసిన యూరియా అందజేయనీ రైతుల ఆధ్వర్యంలతో ఏడిఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామనీ వైసిపి సవన్వయ కర్త డాక్టర్ ధారా సుధీర్ హెచ్చరించారు. వైసిపి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి- సంక్షేమం అంటూ ప్రజలను నాయకులు మభ్యపెట్టడం తప్పా అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమన్నారు. రైతులకు సకాలంలో ఎరువులను అందజేయడంలో ప్రభుత్వానికి చిత్త శుద్ధిలేదన్నారు. తహశీల్దార్ కార్యాలయం శిథిలావ్యస్థకు లో ఉన్నందున గ్రామసచివాలయంలోకి మార్చి అనంతరం కార్యాలయం పున: నిర్మాణం చేపట్టిన అనంతరం మరల తిరిగి తమ కార్యాలయం వెళ్తామనీ కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన ఆదేశంకు సంబంధించిన పేవరు చూపించి సచివాయలంలోకి రావాలని చూస్తున్నారనీ, గ్రామ ప్రథమ పౌరుడు ఎక్కడికి వెళ్ళాలనీ ప్రశ్నించారు. రైతుల సంక్షేమం అంటూ రైతులకు ఎరువులను కూడా ఇవ్వడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందనీ వైసిపి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, నందికొట్కూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మెన్ రమష్‌నాయుడు, పగిడ్యాల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్‌ఉస్మాన్‌భాషా, మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# మొహరం పండుగ సంతోషంగా జరుపుకోవాలి



**ప్యాపిలి జూలై20ప్రభాతవార్త:** మొహరం పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ కోరారు. ప్యాపిలిలో ఆదివారం జరుగుతున్న మొహరం పండగ వేడుకలలో కోట్ల సుజాతమ్మ పాల్గొని ఖాజా బందే నమాజ్ పీర్లను దర్శించుకుని సాములకు చక్కర సమర్పించుకొని మొక్కులు చెల్లించారు. మొహరం పండగను ఎటువంటి అల్లర్లకు పాల్పడకుండ ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకరరెడ్డి, ఖాజాపిరా, శ్రీనివాసులు, అంకిరెడ్డి, గొల్ల రామ్మోహన్, ఎస్ కే. వలీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

**: ఆరు సిల్వర్, మూడు బ్రాంజ్ మొత్తం తొమ్మిది మెడల్స్ కైవసం**



**కర్నూల్ హాస్పిటల్ జూలై 20 ప్రభాతవార్త :** జిల్లాకు చెందిన క్రీడాకారులు విశాఖపట్నం జీవీఎంసీ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో 19, 20 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించిన 10వ ఏపీ సబ్ జూనియర్, జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అక్వాటిక్ ఛాంపియన్షిప్ 2025లో జిల్లా ఈత క్రీడాకారులు ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. గ్రూప్ 1 బాలుర విభాగంలో వై. దేవసృత్ సాయి 200, 100 మీటర్స్ ఫ్రీ స్టైల్ లో ద్వితీయ స్థానం, 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో ద్వితీయ స్థానంలో నిలిచి మూడు సిల్వర్ మెడల్స్, బాలికల విభాగంలో హేమలత 200, 100 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో ద్వితీయ స్థానం, 100 బ్రెస్ట్ స్ట్రోక్ లో ద్వితీయ స్థానంతో మూడు సిల్వర్ మెడల్స్, 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ లో తృతీయ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్, గ్రూప్2 బాలికల విభాగంలో కురువ శృతి 200 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్, 800 మీటర్స్ ఫ్రీ స్టైల్ ఈవెంట్స్ లో తృతీయ స్థానంలో నిలిచి రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ప్రతిభ కనభరిచిన క్రీడాకారులను డీ ఎస్ డీ వో భూపతి రావు, స్విమ్మింగ్ కోచ్ నటరాజ్, కర్నూలు డిస్ట్రిక్ట్ అక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నరసింహాచారి, రామకృష్ణ యాదవ్ అభినందించారు.

# నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్సు కార్యక్రమం

**నంద్యాల, జూలై 19, ప్రభాతవార్తప్రతినిధి**



నేడు నంద్యాల కలెక్టరేట్లఓ గ్రీవెన్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటలో తెలిపారు. సోమవారము ఉదయం 9.30నిమిషాలకు మండల డివిజన్, నియోజక వర్గ, మున్సు పల్ కార్యాల యాల్లో గ్రీవెన్సు కార్యాక్రమము నిర్వహించడము జరుగతుందని అమె చెప్పారు. అలాగే అర్జిదారు జిల్లా కేంద్రమునకు రాకుండానే అన్‌లైన్ ద్వారానే తమ దరఖాస్తులు సమర్పించ వచ్చునని అమె తెలిపారు. లేదా టోల్ ఫ్రీనెంబరు 1100ను కూడా సంప్రదించవచ్చునని చెప్పారు. మీ మండల, డివిజన్, నియోజక వర్గాలో సమస్య పరిస్కారము కాకపోతే జిల్లా కేంద్రానిఇక రావచ్చునిని అమె తెలిపారు.

# వాల్మీకులకు టిడిపి పార్టీలో.. పెద్దపీట..!

**: చంద్రబాబు స్ఫూర్తితో వాల్మీకులు చైతన్యవంతులు**

**: తెలుగుదేశం పార్టీలో బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం**

**: వాల్మీకి సీనియర్ నాయకుడు కొండా గోవింద**



**చిప్పగిరి, జులై, 20, ప్రభాతవార్త :** క్రీస్తు శేషులు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత వాల్మీకులు రాజకీయంగా అడుగులు వేసి రాజకీయ చైతన్య వంతులు అయ్యారని చిప్పగిరి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండా గోవిందప్ప పేర్కొ న్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వ ర్యంలో ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి జరుగు తుందని కొనియాడారు. ఆలూరు తాలూకా ఇన్చార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు ముమ్మరంగా జరిగినట్లు తెలిపారు. అంతేకాక ప్రభుత్వ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం అన్ని గ్రామాల్లో వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నార న్నారు. వివిధ రాజకీయ పార్టీల్లో అగ్రవర్ణాలకు పెత్తందారులకు పదవులు రాజకీయ ప్రస్థానం నడుస్తుండగా, తెలుగుదేశం పార్టీలో మాత్రం బడుగు బలహీన వర్గాల నేతలు అభివృద్ధి చెందుతున్నారని రాజకీయ పదవులు అనుభవిస్తున్నారన్నారు. ఆలూరు నియోజకవర్గం వాల్మీకులు అధిక జనాభా ఉన్న నియోజకవర్గమ న్నారు. ఇలాంటి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు కూడా ఎక్కువగా వాల్మీకులకు ప్రభుత్వం కేటాయిస్తుందని కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను చిప్పగిరి మండల సొసైటీ అధ్యక్షుని నామినేటెడ్ పోస్టుకు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ సాకారంతో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వా నికి, కర్నూల్ ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు కు, ఎంపీ బస్తిపాడు నాగరాజుకు, ఆలూరు పరిశీల కులు పూల నాగరాజుకు, తనకు కేటాయించాలని పేర్కొన్నట్లు కూడా తెలియజేశారు. చిప్పగిరి మండలం వాల్మీకుల ఎక్కువ జనాభా ఉన్న మండలమన్నారు. ఈ మండలంలో నామినేట్ పోస్టులను ఎక్కువగా వాల్మీకులకు కేటాయించాలని కోరుతున్నట్లు కూడా తెలిపారు. తనకు కచ్చితంగా బెల్డోనసహకార పరపతి సంఘం నామినేటెడ్ పోస్ట్ దక్కుతుందన్నారు. తనకు నియోజకవర్గంలోని అందరి నేతలు సహకరించి రాజకీ య ఎదుగుదలకు పార్టీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కూడా కోరుతున్నట్లు తెలిపారు. తాను తెలుగుదేశం పార్టీలో పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం సేవలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# చంద్రబాబు షూరిటీ.. మోసం గ్యారంటీని జయప్రదం ఏయండి

**- వైఎస్సార్సీపీ శ్రశణులు, నాయకులు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలి**

**- టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డి**



**మంత్రాలయం, జూలై20, ప్రభాతవార్త;** మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి జయప్రదం చేయాలని మాజీ టీటీఈ పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రమైనమైన మంత్రాలయంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ మోం గ్యారంటీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి.భీమరెడ్డి, వైఎస్సార్సీపీ మండల ఇన్‌చార్జి విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో పెద్దాయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు వై.సీతారామిరెడ్డి మాట్లాడుతూ టీడీప పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం విఫలమయ్యిందన్నారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి నేతృత్వంలో గ్రా మ గడపకు వెళ్లి రీ కాల్ చంద్రబాబు అనే క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లబ్ధిదారులకు అందిన పథకాలు, అందలేని పథకాలను వివరించాలన్నారు. అలాగే నియోజకవర్గంలో రైతులకు అవసరమైన ఎరువుల సక్రమంగా పంపిణీ చేయకుండా రాజకీయం చేస్తున్నారన్నారు. చంద్రబాబు మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.